ఆరు ప్రాణాలు పోవడంలో

తప్పు ఎవరిది?

తిరుపతి ఘటనపై విమర్శలు

(యం.వి.రామారావు, ప్రత్యేక ప్రతినిధి)

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీలో టిటిడీ అధికారుల, పోలీసుల అలక్ష్యం,తొందరపాటు వల్ల ఆరు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. సీఎం పర్యటనతో పోలీసులను అటు తరలించి ఇటుభక్తుల ప్రాణాలను బలి పెట్టారనిమాజీ సీఎం జగన్ ఆరోపించాడు.ఏదిఏమైనా టోకెన్లు కోసం లక్షలాదిమంది రాగా సరైన ఏర్పాట్లు చేయలేకపోవడం టీటీడీ వైఫల్యమేనంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీఎం చంద్రబాబు అధికారులపై చర్యలు తీసుకోవడం, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ప్రభుత్వం తరుఫున క్షమాపణ చెప్పడం వల్ల పోయిన ప్రాణాలు తిరిగిరావు.పరిహారం ఎన్ని కోట్లు ఇచ్చినా పోయిన కుటుంబసభ్యులను ప్రభుత్వం ఇవ్వలేదుకదా.భక్తులకు టిటీడీ కూడా క్షమాపణ చెప్పాలని డిప్యూటీ సీఎం అన్న మాటకు టీటీడీ చైర్మన్ తాము చెబితే ప్రాణాలు రావని,ఎవరో చెబితే క్షమాపణ చెప్పాలని అనుకోవడంలేదన్నారు.తప్పు జరిగిన మాట వాస్తవమే నని,అందుకు సంతాపం ప్రకటించామని,మృతుల కుటుంబాలకు 25లక్షలరూపాయలు పరిహారం ప్రకటించామని తెలిపారు.గాయపడ్డ వారికి 2 లక్షల పరిహారం ప్రకటించామన్నారు.సీఎం న్యాయ విచారణకు ఆదేశించారని,ఆ నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు.ఆమేరకు కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.

అసలు 10రోజుల వైకుంఠదర్శనం ఏర్పాటు చేయడమే తప్పు అని విమర్శలు వినిపిస్తున్నాయి.గత ప్రభుత్వ హాయాంలో బోర్డు తీసుకున్న నిర్ణయాలను పరిశీలించే హక్కు కొత్త బోర్డుకు ఉందని భక్తులు పేర్కొంటున్నారు. ఒకవేళ కొనసాగించాలనే ఆలోచన ఉంటే ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి. అయినా సాంకేతిక పెరిగిన ఈ రోజుల్లో ఇంకా టోకెన్లు జారీ చేసే ప్రక్రియ ప్రవేశపెట్టి ఇలాంటి దారుణాలకు అవకాశం కల్పించడం తెలివితక్కువ ఆలోచనగా భక్తులు ఆరోపిస్తున్నారు.దర్శన టిక్కెట్లు ఆన్లైన్లో జారీ చేసే నెట్వర్క్ టీటీడీ ఆధీనంలో ఉంది. తిరుపతిలో ఇలా టోకెన్లు జారీ చేయడం మూమ్మాటికీ టిటిడీ తప్పేనని చెప్పకతప్పదు.

కేవలం అనారోగ్యం గా ఉన్న వ్యక్తిని తప్పించడం కోసం తొందరపాటు నిర్ణయంతో పోలీసు అధికారి గేట్లు తెరవడం వల్ల ఈ దారుణం జరిగిందని వార్తలు వచ్చాయి.వేలాదిమంది గుమిగూడి నప్పుడు అలా గేట్లు తెరిస్తే భక్తులు వేరే విధంగా భావించి తాము ముందు వెళ్లాలనే హడావుడిలో తొక్కిసలాట జరగడం సాధారణమే ననే విషయం పోలీసు అధికారికి తెలియకపోవడం శోచనీయం.గతంలో జరిగిన తొక్కిసలాటల నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం గర్హనీయం.అసలు తిరుపతిలో జారీచేయ్యాలను కోవడం అనాలోచితచర్య. తిరుమల క్యూలైన్ లోనే టిక్కెట్లు జారీ చేస్తే సరిపోయే దానికి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం క్షమించరాని విషయంగా భావించాల్సి ఉంటుంది. ఇదిలాఉండగా టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి తాను ఈ ఘటనలో బాధిత కుటుంబాలవారికి క్షమాపణ చెబుతున్నానని ప్రకటించడం ఈ ఘటనలో ట్విస్ట్.చైర్మన్ ఎవరో చెప్పమంటే చెప్పాలా అంటే సభ్యుడు చెప్పడం విశేషం.అవసరమైతే బాధిత కుటుంబాలు వారి కాళ్లు పట్టుకుంటామని సభ్యుడు వ్యాఖ్యానించడం గమనార్హం.సీఎం అజాగ్రత్త, నిర్లక్ష్యం క్షమార్హం కాదని, భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు జరిగితే సహించమని అధికారులను గట్టిగా హెచ్చరించారు.అలాగే ఈవో, చైర్మన్ లను కూడా చివాట్లు పెట్టారు.ఏదిఏమైనా సంఘటనలు జరిగిన తరువాత బాధపడే కన్నా మానవ తప్పిదాలను పరిగ్రహించాలి.అందుకు కార్యక్రమం ప్రణాళిక వేసే ముందే సమీక్ష చేసి నిర్ణయం తీసుకుంటే ఇలాంటి తప్పిదాలకు అవకాశం ఉండదు.లేకపోతే అమాయకపు ప్రాణాలు బలి అవుతాయి.ప్రాణాల పట్ల విలువ లేని అధికారులపై తక్షణ చర్యలు చేపట్టక తప్పదు.చంద్రబాబు ఇటువంటి విషయాల్లో కఠినంగా ఉండాలి.గతంలో రాజమండ్రి పుష్కరాలలో అధికారులు అనాలోచిత నిర్ణయాలకు 27 మంది బలయ్యారు.ఇలాంటి సంఘటనలు యాదృశ్చికంగా జరిగినా మానవ తప్పిదాలు అనక తప్పదు.కావున సీఎం మరింత కఠినంగా ఇటువంటి సందర్భాలలో నిర్ణయాలు తీసుకోవాలి లేదా ఆదేశాలు జారీ చేయాలి.

పల్లెకు పోదాం....పండుగ చెద్దాం

సంక్రాంతి పండుగ వచ్చిందంటే తెలుగురాష్ట్రాలలో సందడి ప్రారంభమవుతుంది. హరిదాసులు, గంగిరెద్దులు,కోడి పందేలు,పల్లె పిండివంటలు గుర్తుకు వస్తాయి. నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న ప్రజలు సంక్రాంతి కి పల్లెకు వెళ్లాలని నెల రోజుల నుంచీ ప్రణాళిక వేసుకుంటారు.ఏడాదికి ఒకసారైనా అయిన వాళ్లందరి మధ్య,సొంతూళ్లో గడపాలని ఎదురు చూస్తుంటారు.నగర జీవులు ఉరుకుల పరుగుల జీవితం నుంచి వారంపాటు పల్లెల్లో ప్రశాంతంగా గడపాలని పల్లెకు ప్రయాణం అవుతారు.సంక్రాంతి కి మించిన పెద్ద పండుగ లేదని బస్సులు రేటు పెంచినా,రైలు టిక్కెట్ దొరకపోయినా ఏదోరకంగా పల్లెకు పిల్లాపాపలతో చేరతారు.పల్లెల్లో ఉన్న ముసలి తల్లిదండ్రులు తమ బిడ్డలు కోసం కళ్లు

కాయలు కాసేలా ఎదురు చూస్తుంటారు. పిల్లలు వస్తున్నారని వారు సాంప్రదాయిక పిండి వంటలు తయారు చేసి ఉంచుతారు.అరెసలు, చక్కిడాలు, కారప్పూస,కజ్జికాయలు తదితర పిండివంటలు,ఇతర షడ్రసోపేతమైన విందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచుతారు.ఈ వారం రోజులైనా స్వచ్ఛమైన గాలి పీల్చుకుందామని,చిన్న నాటి దోస్తులు తో సరదాగా గడపాలని ఉత్సుకతతో బయలు దేరతారు.హైదరాబాద్,బెంగుళూరు,పూనా తదితర నగరాల నుంచి ఆంధ్రప్రదేశ్ పల్లెలకు వేలాది గా నగరం జీవులు తరలి వస్తున్నారు. బస్సుస్టేషన్లు, రైల్వే స్టేషన్లు కిక్కిరిసి పోయాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి కార్లు,ఇతర వాహనాలతో ట్రాఫిక్ జాం అవుతున్నది.దేవదాసు సినిమా లో "పల్లెకు పోదాం,పారును చూద్దాం" పాటు గుర్తుకువస్తుంది. కాని నేటి ఆధునిక కాలంలో "పల్లెకు పోదాం,పండుగ చెద్దాం " అనే సామెత వర్తిస్తుంది. సంక్రాంతికి తెలుగు లోగిళ్ళలో రంగవల్లులు తీర్చి దిద్దుతారు. చెరువుల వద్ద బసవన్న లు, ఆవులు,గెదెలు దిగడం వంటి నాటి తీపి గురుతులు.అమ్మమ్మ గారింటికివెళ్ళడం.అక్కడ తాతయ్య,మామ,అత్తమ్మ,పిన్నీ బాబాయి లు వాళ్లపిల్లలను కలుసుకోవడం,వారికి బహుమతులు తీసుకు వెళ్లడం ఇవ్వన్నీ ఆనందాన్ని కలిగిస్తాయి.పాన్ ఇండియా సినిమాల కంటే పల్లెకు వెళ్లి చిన్ననాటి స్నేహితులతో కబుర్లు సంతోషాలు ఇస్తాయి.సాయంత్రం కోడి పందెలకు వెళ్లడం మరింత ఆనందం కలిగిస్తుంది. కోడిపందాలు తెలుగు సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక.ఈ కోడిపందాలు ఈనాటికి కావు.వీటికి చాలా చారిత్రిక నేపథ్యం ఉంది.సింధులోయ నాటి నాగరికత నాటి నుంచి ఈ పందాలు ఉన్నాయని చారిత్రిక ఆధారాలు ఉన్నాయి.ఇప్పటికీ చైనా,తూర్పు దేశాలలో కోడి పందాలు జరుగుతున్నాయి.పల్నాటిసీమ పౌరుషాలకు ప్రతీతి.కోళ్లకు కూడా పౌరుషం ఎక్కువ. అందుకే ఈ సీమలో వీటిని పందాలకు వాడతారు. చరిత్ర లో నాగమ్మ,బ్రహ్మనాయుడు,నలగామరాజు, బాలచంద్రుడు పాత్రలు నేడూ కనిపిస్తుంటాయి. ఈ చారిత్రిక కథను పల్నాటి యుద్ధం సినిమా గా తీసారు. గోదావరి జిల్లాల్లో కూడా కోడి పందాలు లక్షల్లో జరుగుతాయి.వీటిని జూదం క్రింద పరిగణించి ప్రభుత్వాలు నిషేధించినా పల్లెల్లో జరుగుతునే ఉన్నాయి.వీటితో పాటు ఎడ్ల పందాలు కూడా ప్రజలను ఆకట్టుకుంటాయి.అలాగే భోగిపండ్ల పేరంటాలు, గొబ్బెమ్మల ఆటలు పిల్లలు,మహిళలతో లోగిళ్లు సందడిగా ఉంటాయి. గతంలో సంక్రాంతి వచ్చిందంటే పల్లెలు ధాన్యరాసులతో కళకళలాడుతుంటాయి. గతంలో ఇంటిముందు ధాన్యపు పురులు, తాటి ఆకు పందిరలు,పేడ కళ్లాపులు,రంగవల్లులు,గోమాతలు,బసవన్న లు, పాలిచ్చే గెదెలు స్వాగతం పలికేవి. నేడు వీటిలో కొన్ని కనిపించకపోయినా స్థూలంగా పల్లె మారలేదు. ఇప్పటికీ భోగి రోజున తెల్లవారుజామున భోగి మంటలను వేస్తారు.పనికిరాని పాతవస్తువులు మంటల్లో వేస్తారు.ఇది ఒకరకంగా మనంతెలుసుకోవలసినవిషయం.కొత్తవి మన ఇంట్లో ప్రవేశిస్తే పాత వాటిని బయటకు పంపాలి.మరీ పాడైన చెక్క తదితర వస్తువులను భోగిమంటల్లో వేయాలంటారు.ఆరోజు పిల్లలకు కొత్త బట్టలు వేసి భోగి పండ్లు పోస్తారు.భోగి పేరంటాలు చేసి వారికి పళ్లు,శనగలు పంచుతారు. రెండో రోజు సంక్రాంతి రోజు బంధువులందరితో షడ్రసోపేతమైన పిండివంటలతో విందు చేసుకుంటారు.సాయంత్రం కోడి పందాలకు వెళ్లి సరదాగా గడుపుతారు. ఇదే రోజు పెద్దల పండుగ అని కూడా అంటారు.పెద్దలను స్మరించుకుంటారు.ఆదే రోజు పిల్లలతో బొమ్మల కొలువు పెట్టిస్తారు.ప్రతి పండుగకు కొత్త బొమ్మలు తెచ్చి పెడుతుంటారు. ఆ బొమ్మల చరిత్ర అమ్మమ్మలు తాతయ్యలు వివరించి చెబుతారు.మూడోరోజు కనుమ పండుగ.ఆరోజు మాంసాహారం వండుకుంటారు నేటి రోజుల్లో. కాని నాటి రోజుల్లో పశువుల పండుగ.ఆరోజు పశువులను చెరువులో కడిగి వాటి కొమ్ములకు రంగులు వేసేవారు.ఎద్దులను,ఆవులను అలంకరించే వారు.కనుమ రోజు మినప గారెలు తినాలని పెద్దలు అంటారు.

ఈమూడురోజులు హరిదాసుల"హరిలో రంగ హరి"అంటూ పాటలు,వారి తల మీద ఉన్న గిన్నెలో బియ్యం పొయ్యడం పిల్లలకు ముచ్చటగా ఉంటుంది.పొద్దున్నే గొబ్బెమ్మల పెట్టి "గొబ్బియలే గొబ్బియలే..,సుబ్బీ గొబ్బెమ్మా..పిల్ల నివ్వవే"అంటూ పిల్లలు పాటలు పాడతారు. గంగి రెద్దులు "అయ్యవారికీ దండం పెట్టు,అమ్మవారి కీ దండం పెట్టు " అంటూ వాటితో ఆటలు ఆడిస్తారు.రాత్రి పూట గంగిరెద్దులు వాళ్లు అందరూ కలిసి ఒకచోట బసవన్న లతో ఆడిస్తారు. ఇలా వారం రోజులు క్షణాల్లో గడిచిపోతాయి.మళ్లీ వేసవికి వస్తామంటూ తీపి గురుతులతో తిరుగు ప్రయాణమవుతారు. తెలంగాణ పల్లెల్లోనూ ఇదే సందడి ఉంటుంది.పిండివంటల్లో మురుకులు ప్రధానమైనవి. తెలంగాణ లో సంక్రాంతిని పతంగుల పండుగ అని అంటారు. పిల్లగాళ్లు పతంగులను ఎగురవేస్తారు.

– యమ్వీఆర్

యువతరం పిడికిలెత్తితే

సవాళ్ళు సలామ్ చేస్తాయి!

యువత ఎదుగుదలలో ఆకాశమే హద్దు, అవకాశం ఏదైనా వదలొద్దు..ఆధునిక టెక్నాలజీ మీకు బలం కావాలి, మీరు బానిస కావొద్దు?

దండిగా గల యువశక్తిని ఈ దేశ భావి భారత నిర్మాతలుగా, యావత్ జాతి సంపదగా తయారు చేయండి..

ఓ యువత మేలుకో నిన్ను నువ్వు తీర్చిదిద్దుకో,వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో నడుస్తూ వర్తమానాన్ని సద్వినియోగపరుచుకోండి అదే మీర్చే గొప్ప బహుమతి..

పాలకులారా! "స్వామి వివేకానంద ఆశయాలు-యువత ఆకాంక్షలు" నెరవేర్చడమే మీ ప్రథమ కర్తవ్యంగా ఎంచుకోండి

భారత దేశం ప్రపంచంలోనే అధిక జనాభా గల దేశంగా అవతరించింది. దేశ జనాభాలో 65 శాతం 35 ఏళ్ల లోపు వారే!. ఈ యువశక్తిని మరియు దేశ జనాభాలో సగ భాగమైన మహిళా శక్తిని నైపుణ్యం గల మానవ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉత్పాదక శక్తి పెంచుకోవడంలో మన దేశంలో అలక్ష్యం రాజ్యమేలుతుంది. యువత అంటే? ఏదో ఒక కుటుంబానికి చెందినవారు మాత్రమే కాదు. భావి భారత ప్రగతి నిర్మాతలుగా, యావత్ జాతి సంపదగా భావించి వారిలోని యువశక్తి సద్వినియోగ పరచబడాలి. వారి నైపుణ్యాలకు పదును పెట్టి వారికి నచ్చిన రంగాల్లో ఎదగనివ్వాలి. యువతరం విద్యాబుద్ధులతో పాటు విమర్శనాత్మకంగా ఆలోచించడం, సమకాలీన నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు వారి విజ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలి. సమస్యలు, సవాళ్లకు కుంగిపోకుండా జీవితాన్ని అర్థవంతం చేసుకోవడానికి కావలసిన ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందించుకోవాలి. యువతరానికి జీవితం విసిరే కఠిన సవాళ్లను దీటుగా ఎదుర్కోగలిగిన ఆత్మ శక్తిని, పట్టుదలను, ప్రోత్సాహాన్ని కల్పించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. ఇదే దేశానికి అద్భుతమైన పెట్టుబడి అవుతుంది.

అబ్బాయి పుట్టింది అమ్మాయి ప్రేమ కోసమో, అర ఎకరం భూమి కోసమో, ఆండ్రాయిడ్ ఫోన్ కోసమో కాదు. అమ్మాయి పుట్టింది అబ్బాయి ప్రేమ కోసం, అమ్మ అవడం కోసం మాత్రం అంతకన్నా కాదు. కాల క్రమంలో వయసు పెరుగుతుంటే కొన్ని మానసిక, శారీరక మార్పులు, ఉద్వేగాలు సహజంగా జరుగుతాయి. ఆ మార్పులను స్వాగతిస్తూ జీవితంలో నైతిక విలువలు, విచక్షణతో ముందుకు సాగాలి. కానీ అంతకన్నా ముందు మిమ్మల్ని కన్న తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలను సాకారం చేస్తూ, ఈ దేశ పౌరులుగా దేశ భవిష్యత్తు నిర్మాతలుగా ఎదగాల్సింది మీరే. ఆ శక్తి సామర్థ్యాలు మీలోనే ఉన్నాయి. కానీ నేటి యువత పైపై ఆకర్షణలనే ప్రేమనుకుని, మరోవైపు మద్యం, డ్రగ్స్ , కాలాన్ని నిర్లక్ష్యం చేయడం తదితర వ్యసనాలకు బానిసై ఎంతో విలువైన నిండు జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు. "పుట్టుక నీది చావు నీది నడుమ బతకంతా దేశానిదే" అన్న కాళోజీ స్ఫూర్తిని, అలాగే యువతలో స్ఫూర్తి నింపిన స్వామి వివేకానంద లాంటి మహనీయుల జీవిత ఆశయాలను విస్మరిస్తున్నారు. అనైతిక పెడ ధోరణులు ఆండ్రాయిడ్ ఫోన్ మాయలో పడి చాలా విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. యువతలోని శక్తిసామర్థ్యాలను ప్రపంచ దేశాలకు పంచి ఆ శక్తిని సమాజ అభివృద్ధి కోసం పాలకులు ఉపయోగించు కోవాలని మార్గ నిర్దేశం చేశారు. అంతేకాదు వారి రచనలు యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపి, సక్రమ మార్గంలో నడిచేలా ఉంటాయి.

వాటిని అధ్యయనం చేయడంలో యువత నిర్లక్ష్యం చేస్తున్నారు. స్వామి వివేకానందుడు తన జీవిత కాలమంతా కృషి చేశారు. వారి జీవిత ప్రయాణం చిన్నదైనా సమాజానికి, పాలకులకు యువతకు ఎన్నో విలువైన రచనలు, సందేశాలు అందించడంతో పాటు ప్రపంచ దేశాల వేదికల మీద ప్రసంగించిన భారతీయుడుగా ప్రపంచ చరిత్ర పుటల్లో నిలిచారు. అందుకే 12 జనవరి స్వామి వివేకానంద జన్మదినాన్ని మన దేశం "జాతీయ యువజన దినోత్సవంగా" నిర్వహించుకుంటుంది. కాలానికి ఎదురీది కావలసింది సాధించాల్సింది యువతనే. పాలకులు యువతను సక్రమ మార్గాన నడిపించి స్వార్థ రహిత సమాజాన్ని నిర్మించాల్సింది పోయి యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. పవిత్రులు, స్వార్థ రహితులైన స్త్రీ, పురుషులను నాకు ఇవ్వండి నేను ఈ ప్రపంచాన్ని కదిలిస్తానన్నారు. శక్తి అంతా యువతలోనే ఉంది అన్నారు. విలపించడం మానండి, ప్రపంచంలో ఉన్న దేవుళ్ళందరికీ మోకరిల్లి విలపించినా దుఃఖం తొలిగిపోదు. మూఢనమ్మకాలకు లొంగకుండా, బానిస కాకుండా జాగరూకుడవై నువ్వే అనంతుడవై ఉండాలని స్వామి వివేకానంద అన్నారు. నేటి యువత ధైర్యంగా ముందుకు సాగాలి, ప్రతి పని అవహేళన, వ్యతిరేకత తర్వాతే ఆమోదం పొందుతుందని గమనించాలి. సంసిద్ధత, పని మీద శ్రద్ధాసక్తులు ఉంటే ఏ శక్తి అడ్డుకోలేదు. ఇతరుల దోషాలు ముచ్చటించక మీ లక్ష్యసాధన వైపు పయనించాలి. నాయకుడు సేవకుడుగా ఉంటూ ప్రేమించే హృదయంతో, పని చేయాలనే తపనతో అమలు చేసిన వ్యక్తుల చరిత్రే ప్రపంచ చరిత్ర. ప్రతి పనిలో ఆచరణాత్మకతను విడనాడడం వల్లనే దేశం పూర్తిగా నాశనం అవుతుందనేది కాదన లేని నిజం. యువకులు మహత్కార్యాలు సాధించడానికే జన్మించారని నమ్మి బాధ్యతలను మీ భుజాల మీద వేసుకొని మీ భవిష్యత్తుకు మీరే బాధ్యులని తెలుసుకోవాలి. మీకు కావాల్సిన బలం శక్తి మీలోనే ఉన్నాయి, మరణించడానికి ముందు జీవితం పరమావధిని సాధించాలని తెలియజేశారు. ఎంతసేపు జరిగిపోయిన దాని గురించి, జరగబోయే దాని గురించి ఆలోచిస్తూ.. చేతిలో ఉన్న పనిని నిర్లక్ష్యం చేస్తారు. ఆ చిన్న అశ్రద్ధ ఎదుగుదలకు పెద్ద అవరోధంగా మారుతుంది. ఉన్న వర్తమానాన్ని సద్వినియోగం చేసుకుంటూ మన శక్తి మొత్తాన్ని చేస్తున్న పనిపై పెట్టడమే విజయ సూత్రం. ఈ విధానంలో ప్రయత్నిస్తూ భారతీయ యువతకు స్పష్టమైన దిశా నిర్దేశం లేదనే అపకీర్తిని యువత, పాలకులు సమిష్టి నిర్ణయాలతో తుడిచి పారేయాలి. అలాగే నేటి యువత సన్మార్గంలో నడుస్తూ, వర్తమానాన్ని సద్వినియోగ పరుచు కోవడమే ఈ సమాజానికి మీరిచ్చే అద్భుతమైన బహుమతి. "జస్ట్ డెడికేట్ యువర్ సెల్ఫ్ టు నౌ" యువతకు బెస్ట్ కెరీర్ అడ్వైజర్ ఇదే.. ఏ దేశ ప్రగతికైనా సమర్థ మానవ వనరులే కీలకం అని భావిస్తూ స్వామి వివేకానంద ఆశయాలు, యువత ఆకాంక్షలు నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలకపాత్ర వహించాలి. చరిత్రలో యువత ఆగ్రహానికి నియంతలే నేలకూలారన్న సోయితో, ప్రజాశ్రేయస్సే పరమావధిగా పాలన సాగించండి.

– మేకిరి దామోదర్,
సోషల్ అనలిస్ట్,
9573666650.

టేబుల్ క్యాలెండర్ 2025

12 నెలల క్యాలెండర్ ను అరపేజీలో అందరికీ అర్థమయ్యే రీతిలో తయారు చేసిన టేబుల్ క్యాలెండర్ 2025ను టేబుల్ పైన అంటించుకుంటే మనకు సంవత్సరంలో ఏ నెల యొక్క తేది యొక్క వారంను చిటికెలో సులభముగా చూడవచ్చును.

మొదటి విధానం

పోస్టుకార్డు ను అడ్డంగా తీసికొని దాని పైన 12 అడ్డు గడులు,7 నిలువ గడులలో రూ పొందించిన ఈ క్యాలెండర్ లో మొదటి 7 గడులలో 12 నెలల పేర్లు,వాటి క్రింద వారంల పేర్లు వరుసగా వ్రాస్తూ, వాటి ఎదురుగా ఉన్న మిగతా గడులలో 1 నుండి 31 వరకు తేదీలను వ్రాయబడినవి.

వారం పేరు తెలుసుకోవడం ఎలా చూద్దామా రండి

ఉదాహరణకు: తే 14.01.2025 ది ఏ వారం అగును?

వివరణ: మనకు కావలసిన జనవరి నెలలో దిగువగా 14 వ తేదికి అడ్డంగా ఎడమ వైపు చూస్తే లిమంగళవారం అని ఉంది.(అడ్డంగా,నిలువగా రెండు ఖండించిన దగ్గర).అంటే తే 14.01.2025 ది మంగళవారం అవుతుంది. ఈ సంవత్సరం మనకు సంక్రాంతి పండగ మనకు మంగళవారం అవుతుంది.

మరో ఉదాహరణ:

తే :15.8.2025 ది ఏ వారం అవుతుంది?

వివరణ: మనకు కావలసిన ఆగస్టు నెలలో దిగువగా,15 వ తేదికి అడ్డంగా ఎడమ వైపు చూస్తే శుక్ర అని ఉంది.అంటే తే: 15.8.2025ది శుక్రవారం అవుతుంది. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం మనకు శుక్రవారం అవుతుంది.



TABLE CALENDAR - 2025

With Blessings of Gurupujyulu Dr. DSN Sastry Garu.

JAN OCT	MAY	AUG	FEB MAR NOV	JUNE	SEPT DEC	APRIL JULY					
WED	THU	FRI	SAT	SUN	MON	TUE	1	8	15	22	29
THU	FRI	SAT	SUN	MON	TUE	WED	2	9	16	23	30
FRI	SAT	SUN	MON	TUE	WED	THU	3	10	17	24	31
SAT	SUN	MON	TUE	WED	THU	FRI	4	11	18	25	
SUN	MON	TUE	WED	THU	FRI	SAT	5	12	19	26	
MON	TUE	WED	THU	FRI	SAT	SUN	6	13	20	27	
TUE	WED	THU	FRI	SAT	SUN	MON	7	14	21	28	

How do you know a day in a week?
Exa - Which Day fall on 15th January 2025?
If you see from above table observe month of January from below and 15th in the same month horizontally wednessday, so January 15th as on wednesday.

"Wish You a Happy New Year & Pongal 2025"

అరచేతిలో 2025వ సం.క్యాలెండరు

వారాల పేర్లు	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
కోడ్లు	1	2	3	4	5	6	0

వారం పేరు తెలుసుకోవడం ఎలా చూద్దామా?
ఉదాహరణకు : తే 15.01.2025 ది ఏ వారం అవుతుంది?
వివరణ: చక్కట బొమ్మలో జనవరి నెల కోడ్ 3 ను తేది 15 కు కలుపగా 18 వస్తుంది. ఈ 18 ను 7చే భాగించగా శేషం 4 వస్తుంది.(భాగహలం మనకు అవసరం లేదు). శేషం 4ను వారంల కోడ్ లలో చూడగా" బుధ " అని ఉంది. అంటే ఈ సంవత్సరం కనుము మనకు తే.15.01.2025 ది.బుధవారం అవుతుంది.

వారం పేరు తెలుసుకోవడం ఎలా చూద్దామా రండి

ఉదాహరణకు: తే:26.01.2025 ది ఏ వారం అవుతుంది?

వివరణ: వృత్తం పటంలో జనవరి నెల కోడ్ 3ను తేది 26కు కలుపగా 26o3=29 వస్తుంది. ఈ 29ను 7చే భాగించగా శేషం 1 వస్తుంది.(భాగహలంతో మనకు పని లేదు).ఈ శేషం 1ను వారంల పట్టికలో చూడగా 1కు ఎదురుగా ఆదివారం అని ఉంది.అంటే తే: 26.01.2025 ది ఆదివారం అవుతుంది. ఈ సంవత్సరం మనకు గణతంత్ర దినోత్సవం ఆదివారం అవుతుంది.

మరో ఉదాహరణ:

తే: 22.12.2025 ది ఏ వారం అవుతుంది?

వృత్తం పటంలో డిసెంబర్ నెల కోడ్ 1ను తేది 22కు కలుపగా 22o1=23 వస్తుంది. ఈ 23ను 7 చే భాగించగా శేషం 2 వస్తుంది.ఈ 2ను వారంల పట్టికలో చూడగా సోమవారం అని ఉంది.అంటే తే: 22.12.2025 ది సోమ వారం అవుతుంది. ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవం మనకు సోమవారం అవుతుంది.

గమనిక: నెలల కోడ్ ,తేదికి కలపగా వచ్చిన మొత్తం 7 కంటే తక్కువగా వస్తే ,భాగించ కుండా డైరెక్టుగా వారంల పట్టికలో చూస్తే సరిపోతుంది.

అరచేతిలో 2025 క్యాలెండర్

2025వ సంవత్సరపు క్యాలెండరును ఒకే పేజిలో రెండు భాషలలో రెండు విధాలుగా అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో తయారు చేయబడినది.మొదటి విధానం టేబుల్ క్యాలెండర్ 2025 పేరుతో ఇంగ్లీషు భాషలో తయారుచేయగా, రెండవ విధానం అరచేతిలో 2025వ సంవత్సరపు క్యాలెండర్ పేరుతో తెలుగులో తయారు చేయబడినది.ఈ రెండు విధానంలలో ఉన్న ఈ 2025 సంవత్సరపు క్యాలెండర్ ముఖ్యంగా విద్యార్థులకు,ఉద్యోగస్తులకు,అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

రెండవ విధానం

అరచేతిలో 2025వ సంవత్సరపు క్యాలెండర్ తయారుచేసే విధానం.

ఒక పోస్టుకార్డు పైన నిలువగా ఒక వృత్తం బొమ్మ గీసి,అందులో మరో రెండు చిన్న వృత్తాలు ఒక దానిలో మరొకటి గీయాలి.బయట వృత్తంను 12 భాగాలు చేసి ఒక్కక్క భాగంలో నెలలు పేర్లు వరుసగా జనవరి నుండి డిసెంబర్ వరకు రాసి,వాటికి ఎదురుగా లోపల వృత్తంలో నెలల యొక్క కోడ్స్ వ్రాసితిని.మధ్యలో ఉన్న చిన్న వృత్తంలో 2025వ సంవత్సరం వ్రాసితిని.దానిక్రింద ఉన్న దీర్ఘ చతురస్ర ఆకారపు పటంలో పైన వారంల పేర్లు ఆదివారం నుండి శనివారం వరకు,వాటికి ఎదురుగా కోడ్స్ 0 నుండి 6 వరకు వరుసగా వ్రాయబడినవి.



వారం పేరు తెలుసుకోవడం ఎలా చూద్దామా రండి

ఉదాహరణకు: తే:26.01.2025 ది ఏ వారం అవుతుంది?

వివరణ: వృత్తం పటంలో జనవరి నెల కోడ్ 3ను తేది 26కు కలుపగా 26o3=29 వస్తుంది. ఈ 29ను 7చే భాగించగా శేషం 1 వస్తుంది.(భాగహలంతో మనకు పని లేదు).ఈ శేషం 1ను వారంల పట్టికలో చూడగా 1కు ఎదురుగా ఆదివారం అని ఉంది.అంటే తే: 26.01.2025 ది ఆదివారం అవుతుంది. ఈ సంవత్సరం మనకు గణతంత్ర దినోత్సవం ఆదివారం అవుతుంది.

మరో ఉదాహరణ:

తే: 22.12.2025 ది ఏ వారం అవుతుంది?

వృత్తం పటంలో డిసెంబర్ నెల కోడ్ 1ను తేది 22కు కలుపగా 22o1=23 వస్తుంది. ఈ 23ను 7 చే భాగించగా శేషం 2 వస్తుంది.ఈ 2ను వారంల పట్టికలో చూడగా సోమవారం అని ఉంది.అంటే తే: 22.12.2025 ది సోమ వారం అవుతుంది. ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవం మనకు సోమవారం అవుతుంది.

– మడ్డు తిరుపతి రావు
గణిత అవధాని, టీచర్
9491326473